‘ఎవరైతే నా వలీ పట్ల (వలీ – ధర్మనిష్టాపరుడైన అల్లాహ్ యొక్క దాసుడు) శతృత్వం వహిస్తాడో నేను అతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నేను ఏదైతే అతనిపై ‘ఫర్జ్’ చేసినానో అది నాకు అత్యంత ఇష్టమైనది; నా దాసుడు దాని ద్వారా తప్ప నాకు చేరువ కాలేడు

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “నిశ్చయంగా అల్లాహ్ ఇలా పలికినాడు: ‘ఎవరైతే నా వలీ పట్ల (వలీ – ధర్మనిష్టాపరుడైన అల్లాహ్ యొక్క దాసుడు) శతృత్వం వహిస్తాడో నేను అతనిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నాను. నేను ఏదైతే అతనిపై ‘ఫర్జ్’ చేసినానో అది నాకు
అత్యంత ఇష్టమైనది; నా దాసుడు దాని ద్వారా తప్ప నాకు చేరువ కాలేడు. ఇంకా అతడు ‘నఫీల్’ ఆచరణలు ఆచరిస్తూ నాకు ఇంకా చేరువ అవుతూనే ఉంటాడు, ఎంతగా అంటే, నేను అతడిని ప్రేమించేంత వరకు. నేను అతడిని ప్రేమించినట్లయితే నేను అతడి వినికిడి శక్తినవుతాను, దేని ద్వారానైతే అతడు వింటాడో, నేను అతడి దృష్టినవుతాను, దేనిద్వారానైతే అతడు చూడగలుగుతాడో, నేను అతడి చేతినవుతాను, దేని ద్వారానైతే అతడు (శత్రువులను) ప్రతాడించుతాడో, నేను అతడి కాలునవుతాను, దేని ద్వారానైతే అతడు నడుస్తాడో. అతడు దేని కొరకైనా అర్థించినట్లయితే, నేను అతనికి తప్పనిసరిగా ప్రసాదిస్తాను; అతడు నా నుండి రక్షణ కోరితే, నేను అతనికి రక్షణ ప్రసాదిస్తాను. ఒక విశ్వాసి ప్రాణాలను తీసే విషయంలో సంకోచించినంతగా, నేను ఏ విషయములోనూ సంకోచించను. ఎందుకంటే అతడు మృత్యువును ఇష్టపడడు, మరియు అతనికి కష్టం కలిగించడాన్ని నేను ఇష్టపడను.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఈ ‘హదీసుల్ ఖుద్సీ’ లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – సర్వ శక్తిమంతుడు, సర్వోన్నతుడు అయిన అల్లాహ్ ఇలా అన్నాడని తెలియజేస్తున్నారు: ఎవరైతే నా ఔలియాలలో ఏ వలీనైనా (వలీ: దైవభీతిపరుడు, ధర్మనిష్ఠాపరుడు అయిన అల్లాహ్ యొక్క దాసుడు; ‘వలీ’ ఏక వచనం, ‘ఔలియా’ బహువచనం –) బాధపెడతారో, అవమానించారో మరియు ద్వేషిస్తారో, నేను అతని పట్ల శత్రుత్వాన్ని ప్రకటిస్తున్నాను. వలీ: అంటే, దైవభీతి కలిగిన, ధర్మనిష్టాపరుడైన, అల్లాహ్’కు ఇష్ఠుడైన ఒక విశ్వాసి: ‘విలాయహ్’ అనే పదానికి అనేక అర్థాలున్నాయి. ఇక్కడ ‘విలాయహ్’ అంటే అటువంటి దాసుని స్థితి, స్థానము. అల్లాహ్ పై అతని విశ్వాసము, దైవభక్తి మరియు అతని ధర్మనిష్ఠల యొక్క స్థాయిపై అతనిపట్ల అల్లాహ్ యొక్క ‘విలాయహ్’ ఆధారపడి ఉంటుంది. ఒక విశ్వాసి, తన ప్రభువు తనపై విధిగావించిన విషయాలను ఆచరించడం ద్వారా తప్ప మరింకే విషయం ద్వారా కూడా తన ప్రభువుకు చేరువ కాలేడు, ఉదాహరణకు: ఆయనకు విధేయత చూపే (ఆయన ఆదేశించిన) ఆచరణలను ఆచరించడం, మరియు ఆయన హరాం చేసిన (నిషేధించిన) విషయాలను వదలి వేయడం మొదలైనవి. అయితే విధిగా ఆచరించవలసిన విషయాలతో పాటు, స్వచ్చందంగా ఆచరించే అదనపు ఆరాధనల ద్వారా అతడు తన ప్రభువుకు మరింత చేరువ అవుతూ ఉంటాడు, తద్వారా అతడు అల్లాహ్ యొక్క

[illegible]

https://www.sunnah.global/hadeeth/te/show/6337